http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాలు నిప్పు కణిక

శుక్రవారం 29 నవంబర్ 2024


పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# ధరణి అర్జీలకు మోక్షం?






- పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ ఫోకస్
- లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలి
- అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలి
- ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదు
- ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి

హైదరాబాద్

ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇవాళ (గురువారం) అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే - మిగతా3లో

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి

- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం
- గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం
- పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం
- పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్



హైదరాబాద్

విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వసతిగృహాల్లో తరచూ ఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాధ్యులైన వారిపై వేటు వేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. - మిగతా3లో



## వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి.59 రాకెట్ ప్రయోగం

- డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 మరో రాకెట్‌ను ఇస్రో ప్రయోగించనుంది
- ఈ రాకెట్ ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.



## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను

- అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని
- హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతాం
- రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తా
- మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్


## నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

- తెలంగాణకు కేంద్రం అదిరిపోయే శుభవార్త...
- 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే.
- కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల.
- ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ
- ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం




వరంగల్

ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను - మిగతా3లో



## ప్రధాని మోదీ హత్యకు ప్లాన్ అంటూ బెదిరింపు కాల్

### అప్రమత్తమైన పోలీసులు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.



## ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

- రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద పేలిన బాంబు
- పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం
- పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్‌ను పోలీసుల గుర్తింపు


## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి.
- హాజరైన కూటమి హేమాహేమీలు

# భారత్‌లో కూడా సోషల్ మీడియాపై నియంత్రణ

ఆస్ట్రేలియా మోడల్ అమలు చేస్తారా..
సోషల్ మీడియా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో లభించే అశ్లీల, అభ్యంతరకరమైన కంటెంట్ నుంచి పిల్లలను దూరంగా ఉంచాలనే ఆందోళన రోజురోజుకు తల్లిదండ్రుల్లో పెరుగుతోంది. అయితే కఠినమైన చట్టపరమైన నిబంధనలు లేకపోవడంతో వీటిని నడుపుతున్న కంపెనీలు భారతదేశంలో పెద్ద ఎత్తున డబ్బు సంపాదిస్తున్నాయి. కానీ ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాను నియంత్రించడానికి చట్టాలు తీసుకొస్తున్నారు. ప్రభుత్వమే స్వయంగా రంగంలోకి దిగి పరిమితులు విధిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆస్ట్రేలియాలో 16 ఏళ్ల లోపు యువత సోషల్ మీడియా వినియోగించడాన్ని నిషేధించారు. దీంతోపాటు ఫ్రాన్స్, లండన్ వంటి దేశాల్లో కూడా ఈ రూల్స్ తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.




**అభిప్రాయాలను కోరిన మంత్రి**

అయితే ఇదే రూల్స్ ప్రస్తుతం ఇండియాలో కూడా అమలు చేయాలని చర్చ మొదలైంది. భారతదేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో మాట్లాడుతూ సోషల్ మీడియా, %ు% ప్లాట్‌ఫారమ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు. ఈ అంశాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలించాలని లోక్‌సభలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అన్నారు. ఈ విషయంలో మరింత కఠినమైన చట్టాలను రూపొందించేందుకు ఏకాభిప్రాయాన్ని రూపొందించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు.

**ప్రశ్నించిన ఎంపీ**

లోక్‌సభలో గందరగోళం మధ్య, అరుణ్ గోవిల్ '%ు% ప్లాట్‌ఫారమ్‌లో చూపించేవి చాలా అసభ్యకరంగా ఉన్నాయని అరుణ్ గోవిల్ ప్రశ్నించారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో వస్తున్న ఈ కంటెంట్‌ని కుటుంబంతో కలిసి కూర్చుని చూసే పరిస్థితి లేకుండా మారిందన్నారు. దీంతో మన నైతిక విలువలు పతనమవుతున్నాయని గుర్తు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అడల్ట్ కంటెంట్‌ను నిరోధించడానికి ప్రస్తుత విధానం ఏంటో మంత్రి మాకు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ ప్లాట్‌ఫారమ్‌ల దుర్వినియోగాన్ని నిరోధించడంలో ప్రస్తుత చట్టాలు ప్రభావవంతంగా లేవన్నారు. ప్రస్తుత చట్టాన్ని మరింత కఠినతరం చేయడానికి ప్రభుత్వం ఏ ప్రతిపాదనను కలిగి ఉందని అడిగారు.

**ఇక్కడ చట్టం సిద్ధం**

ఇటివల ఆస్ట్రేలియా ప్రతినిధుల సభలో 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 13 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ బిల్లు ప్రకారం ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, ఎక్స్‌తో సహా ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 16 ఏళ్లలోపు పిల్లలు ఈ ఖాతాలను కలిగి ఉన్నట్లు తేలితే ఆయా కంపెనీలపై 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల (రూ. 274 కోట్లు) వరకు జరిమానా విధించబడుతుంది. ప్రతిపాదిత చట్టానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి సోషల్ మీడియా కంపెనీలకు ఒక సంవత్సరం సమయం ఇవ్వబడుతుంది. ఆ తర్వాతే వారికి ఆర్థిక జరిమానా విధిస్తారు.

## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



జార్ఖండ్ : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునితా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్




దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు జరిగింది. రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద బాంబు పేలింది. పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం రేపింది. పేలుడు సమాచారంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్ ను పోలీసులు గుర్తించారు. ఉదయం 11.48 గంటలకు పేలుడు జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పేలుడుతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఆటో పార్క్ చేసిన డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు వివరించారు. పేలుడు జరిగిన తర్వాత ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ఏరియాను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. పేలుడుకు గల కారణం ఏంటి అని లోతుగా విచారిస్తున్నారు.

# కుంభమేళకు సిద్ధమవుతున్న అలహాబాద్

**లక్నో :** కుంభమేళా అనేది భారతీయ సంస్కృతికి సంబంధించిన ఒక ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమం. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్వహించబడుతుంది. ఇది ప్రత్యేకంగా నాలుగు ప్రధాన ప్రదేశాలలో ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్), హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. ఈ కుంభ మేళా సమయంలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. హిందూ మత పరమైన దృక్కోణంలో కుంభమేళా చాలా ముఖ్యమైనది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఎందుకు వస్తుంది అనే దానితో ముడిపడి ఉన్న లోతైన నమ్మకాలు, పురాణాలు ఉన్నాయి. ఈ రోజు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం..ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా ఎందుకు నిర్వహించబడుతుందనే దాని వెనుక అనేక మత విశ్వాసాలు ఉన్నాయి. కుంభమేళా మూలం సముద్ర మథనానికి సంబంధించిన పౌరాణిక కథతో ముడిపడి ఉందని నమ్మకం. దేవతలు, రాక్షసులు కలిసి సముద్రాన్ని మథనం చేసినప్పుడు అమృతం ఉద్భవించింది. ఈ అమృతాన్ని పొందడానికి దేవతలు, రాక్షసుల మధ్య 12 దివ్య రోజుల పాటు యుద్ధం జరిగింది. ఈ 12 దివ్య రోజులు భూమిపై 12 సంవత్సరాలకు సమానమని నమ్మకం. ఈ సమయంలో అమృత భాండం నుంచి కొన్ని చుక్కలు 12 ప్రదేశాలలో పడ్డాయని.. ఆ అమృత బిందువులు నాలుగు భూమిపై పడ్డాయని కూడా నమ్ముతారు. కనుక ఈ ప్రదేశాల్లో కుంభమేళా నిర్వహిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురు గ్రహం 12 సంవత్సరాలలో 12 రాశుల చుట్టూ తిరుగుతుంది. గురు గ్రహం ఒక నిర్దిష్ట రాశిలో ఉన్నప్పుడు అదే సమయంలో కుంభమేళా నిర్వహించబడుతుంది.



మహా కుంభమేళా 2025 స్నానం చేసేందుకు ముఖ్యమైన తేదీలు

మొదటి రాజ స్నానం 13 జనవరి 2025న పుష్య పౌర్ణమి రోజున నిర్వహించనున్నారు.

డబ్బులకు ఇబ్బందా.. నెమలి ఈకను ఇంట్లో ఈ దిశలో పెట్టి చూడండి

రెండవ రాజ స్నానం మకర సంక్రాంతి 14 జనవరి 2025 రోజున చేస్తారు.

మూడవ రాజ స్నానం 2025 జనవరి 29న మౌని అమావాస్య రోజున చేస్తారు.

నాల్గవ రాజ స్నానం వసంత పంచమి, 3 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

ఐదవ రాజ స్నానం మాఘ పూర్ణిమ, 12 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

2025 ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున చివరి రాజ స్నానం చేస్తారు.

2025లో మహా కుంభ మేళా ఎప్పుడు నిర్వహిస్తారంటే..

ఈ సంవత్సరం మహా కుంభ మేళా 13 జనవరి 2025 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానుంది. మహా కుంభ మేళా సమయంలో సంగమంలో స్నానం చేయడం వల్ల పుణ్యఫలితాలు లభిస్తాయని నమ్మకం.12 ఏళ్ల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా నిర్వహించనున్నారు. మహా కుంభ మేళా 2025 ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజున ముగుస్తుంది.కుంభమేళా సమయంలో పవిత్ర నదులలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. ఈ సమయంలో ఈ నదుల నీరు అమృతం వలె స్వచ్ఛంగా మారుతుందని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సమస్త పాపాలు నశించి మోక్షం లభిస్తుంది. కుంభమేళా సందర్భంగా లక్షలాది మంది భక్తులు పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరిస్తారు. ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో నిర్వహించే కుంభమేళాలో రాయల్ స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. గంగా, యమునా, సరస్వతి నదులు ఇక్కడ కలుస్తాయి కనుక ఈ ప్రాంతానికి ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఇక్కడ స్నానం చేయడం వల్ల విశేష పుణ్యం లభిస్తుంది.

## వచ్చే నెల 4న శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి.59 రాకెట్ ప్రయోగం



**అమరావతి :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వచ్చే నెల 4న ఏపీలోని తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ సి. 59 రాకెట్ ప్రయోగించనుంది. 4న సాయంత్రం 4.08 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. శ్రీహరికోట షార్‌లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు చురుకుగా జరుగుతున్నాయి. సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 మరో రాకెట్‌ను ఇస్రో ప్రయోగించనుంది. ఈ రాకెట్ ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

## మీ తీరు పద్ధతిగా లేదు.. ప్రతిపక్ష సభ్యులపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం..

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

## సంబరాల సభ.. హాసన్‌లో నిర్వహణకు సీఎం కసరత్తు

**2 లక్షల మంది సమీకరించే యత్నం**

**- దేవెగౌడపై పంతం కోసమే**



**బెంగళూరు:** ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనేలా సీఎం సిద్దరామయ్య వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. 'ముడా' కేసులో తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టడంతోపాటు ఉప ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ ఓటమితో ఖంగు తిన్న తరుణంలోనే బలప్రదర్శనకు సిద్ధమయ్యారు. మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో చన్నపట్టణలో నిఖిల్ ఓటమి అధికార కాంగ్రెస్?కు ఎనలేని సంతోషాన్ని కలిగించింది. చన్నపట్టణ ఎన్నిక ఓ విధంగా మాజీ ప్రధాని దేవెగౌడ, సీఎం సిద్దరామయ్యల మధ్య సమరం అనిపించేలా సాగింది. సిద్దరామయ్య ప్రభుత్వం కూలేంతవరకు విశ్రమిం చేది లేదని దేవెగౌడ శపథం బూని ప్రచారం చేశారు. ఎన్నికల్లో సిద్దరామయ్య కూడా ధీటుగానే పర్యటించి సవాళ్లు విసిరారు. దేవెగౌడ ఒక్కలిగలలో ఒకరికి కూడా ఎదగనివ్వ లేదన్నారు. తాను బీసీ అనే కారణంతో వ్యతిరేకిస్తారన్నారు. కానీ వైకే రామయ్య, నాగేగౌడ, బచ్చేగౌడ, వరదేగౌడ, పుట్టణ్ణ, చలువరాయస్వామి, బాలకృష్ణ, బైరేగౌడ, కేఆర్ పేట చంద్రశేఖర్ వంటి ఎంతోమందిని ఎదగనివ్వకుండా తొక్కిపెట్టారని ఆరోపించారు. డీకే శివకుమార్, డీకే సురేశ్‌లను ముగించాలని ప్రస్తుతం కంకణం కట్టుకున్నారన్నారు. తాను జీటీ దేవేగౌడకు ముందుగానే హెచ్చరించానని లేదంటే ముగిస్తారని హెచ్చరించానన్నారు. కొడుకులాంటివారని చెప్పుకొంటూనే బీఎల్ శంకర్, వైకే రామయ్యలను ముగించారని ప్రచారం చేశారన్నారు. ఉప ఎన్నికల ఫలితాలతో జేడీఎస్ పార్టీకి రామనగరలో ఉనికి లేకుండా పోయింది. హాసన్‌లోనూ ఎంపీ సీటు కోల్పోవడంతో భారీ దెబ్బ పడింది. ఇటువంటి తరుణంలోనే దేవెగౌడ కంచుకోటగా ఉండే హాసన్‌లో భారీ సమావేశం నిర్వహించేందుకు సీఎం సిద్దరామయ్య కసరత్తు చేస్తున్నారు. మండ్య, మైసూరులనుంచే కనీసం 2లక్షలమందిని సమీకరించే ఆలోచనలో ఉన్నారు. భారీ సమావేశం ద్వారా సిద్దరామయ్య తన ప్రతిష్టను పెంచుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయనకు ఆప్తులుగా ముద్రపడిన మంత్రులు మహదేవప్ప, రాజణ్ణలను రంగంలోకి దింపారు.

## లక్కున్నోడు.. బ్రిటన్ వ్యక్తికి రూ.1,800 కోట్ల జాక్‌పాట్!

**నేషనల్ లాటరీ టికెట్‌లో జాక్‌పాట్ కొట్టిన యూకే వ్యక్తి**

**బ్రిటన్‌లోనే మూడో అతిపెద్ద లాటరీ ప్రైజ్‌మనీ గెలుచుకున్న వైనం**

**ఇటీవల నిర్వహించిన డ్రాలో 07, 11, 25, 31, 40 నంబర్లకు జాక్‌పాట్**

అదృష్టం అనేది ఎప్పుడు... ఎవరిని... ఎలా వరిస్తుందో చెప్పలేం. లాటరీ విషయానికొస్తే బంపర్ ఆఫర్ అనేది కోట్ల మందిలో ఒక్కరినే వరిస్తుంటుంది. అలాంటి అదృష్టం తమకే రావాలంటూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు అదృష్ట దేవతను ప్రార్థిస్తుంటారు. దానిలో భాగంగా క్రమం తప్పకుండా లాటరీ టికెట్లు కొంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఒక్కసారి అదృష్టం వరిస్తే అంతే. రాత్రికి రాత్రే జీవితం మారిపోతుంది. దాంతో అప్పటివరకు సాధారణ వ్యక్తులుగా ఉన్నావారు కూడా రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా అవతరిస్తుంటారు. ఇదిగో ఈ బ్రిటన్ వ్యక్తి విషయంలో అదే జరిగింది. రాత్రికి రాత్రే కోట్లు గెలుచుకుని ఆ దేశంలోని సంపన్నుల్లో ఒకడిగా మారిపోయాడు. నేషనల్ లాటరీ టికెట్‌లో జాక్‌పాట్ కొట్టాడు. లాటరీ తగలడంతో ఏకంగా 177 మిలియన్ పౌండ్లు గెలుచుకున్నాడు. భారత కరెన్సీలో సుమారు రూ. 1,800 కోట్లు. మంగళవారం నిర్వహించిన డ్రాలో 07, 11, 25, 31, 40 నంబర్లకు ఈ బంపర్ లాటరీ తగిలింది. బ్రిటన్‌లోనే మూడో అతిపెద్ద లాటరీ ప్రైజ్‌మనీ ఇదే. కాగా, 2022 జులై 19న జరిగిన డ్రాలో 195 మిలియన్ పౌండ్లు గెలుచుకున్న విజేత నేషనల్ లాటరీలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఇక తాజా విజేత ఈ ఏడాది సండే టైమ్స్ సంపన్నుల జాబితాలోని మ్యుజిషియన్స్ హ్యారీస్టైల్స్ (175 మిలియన్ పౌండ్లు), అడెలె (170 మిలియన్ పౌండ్లు)లను దాటేయడం గమనార్హం.

# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

-మొదటిపేజీ తరువాయి

డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది.

**ఎన్నో ఏళ్ల కల..**


కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

**డివిజన్‌కు అన్ని అర్హతలు..**

ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారింది. దీంతో తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. అయితే ప్రధానంగా దక్షిణ భారతదేశ రైల్వేకు గేట్‌వేగా ఉన్న కాజీపేటను డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. కాజీపేట మీదుగా ఉత్తర, మధ్య భారతదేశానికి రైళ్లు నడుస్తున్నాయి. కాజీపేట, వరంగల్ స్టేషన్ల మీదుగా నిత్యం సుమారు 200కు పైగా గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు భూపాలపల్లి, గోదావరిఖని, మణుగూరు, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న బొగ్గు రవాణా కాజీపేట మీదుగానే జరుగుతోంది. ఎక్కువ ఆదాయం వచ్చే జంక్షన్లలో కాజీపేట ముందంజలో ఉంది.

**2019లో పీయూష్ గోయెల్ ప్రకటన..**

తెలంగాణలో ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఆ రెండు కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో వాటిని వేరుగా చూడటం లేదు. ఇక



సికింద్రాబాద్ డివిజన్‌కు అతి సమీపంలో ఉండటంతో కాజీపేటకు డివిజన్ ఇవ్వటం కుదరటం లేదని కేంద్రం చెబుతోందని.. అయితే విజయవాడకు కేవలం 30కి.మీ. దూరంలోనే ఉన్న గుంటూరును డివిజన్ చేసినప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్‌కు 120కి.మీ. దూరంలో ఉన్న కాజీపేటను డివిజన్ చేయటంలో అభ్యంతరం ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. నల్లగొండ జిల్లాలో కొంత భాగం గుంటూరు డివిజన్‌లో, మరికొంత భాగం సికింద్రాబాద్‌లో కొనసాగుతోంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. వాస్తవానికి 2019లోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని లోక్‌సభ వేదికగా వెల్లడించారు. అయినా... రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తెస్తూనే ఉన్నారు.రాష్ట్ర విభజన సమయంలోనే తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేటలో 'ఇంటెగ్రల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)'ని ఏర్పాటు చేస్తామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

**పునర్విభజన చట్టం ప్రకారం..**

రాష్ట్ర అపాయింట్‌మెంట్ డే నుంచి ఆరు నెలల్లోగా భారతీయ రైల్వే ఫీజిబిలిటీ స్టడీ చేస్తుందంటూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని 13వ షెడ్యూలు, ఐటెమ్ నెంబర్ 10 స్పష్టతనిచ్చింది. రైల్వే కనెక్టివిటీని పెంచడానికి కృషి చేస్తుందని వెల్లడించింది. ఫీజిబిలిటీ స్టడీ కోసం రైల్వే సీనియర్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేదు. అయితే... 2019 నవంబర్‌లోనే పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి కోచ్ ఫ్యాక్టరీ గురించి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని వెల్లడించారు. అయినా... రాష్ట్రం తరపున అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రానికి విజ్ఞప్తులు పంపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ కోసం రూ.380 కోట్ల విలువైన 150.5 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. రైల్వే శాఖ 60 ఎకరాలను మాత్రమే అడిగితే... రాష్ట్రం ఏకంగా 150 ఎకరాల స్థలాన్నిచ్చింది. వాస్తవానికి భారతీయ రైల్వేలోని 17 జోన్లలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచే అత్యధిక ఆదాయం వస్తుంది.

**రైల్వే కనెక్టివిటీ ..**

తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ చాలా తక్కువగా ఉంది. కానీ... జోన్ పరిధిలో కోచ్ ఫ్యాక్టరీలు, ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌లు లేవు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు అవసరమైన ప్యాసెంజర్ కోచ్‌లను పెరంబుదూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని నుంచి తెప్పించుకుంటున్నారు. ఈ దృష్ట్యా ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ 1969 తెలంగాణ ఉద్యమ కాలం నుంచే డిమాండ్ ఉంది. అప్పట్లోనే ఉద్యమకారులు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ పోరాడారు. తెలంగాణకు ప్రతిపాదించిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించారు. దాంతో మొండి చెయ్యే ఎదురైంది. ఎట్టకేలకు విభజన చట్టంలో మరోసారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించారు. ఈసారి కూడా హామీ నెరవేరడం లేదు.

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రయోజనం**

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రాష్ట్రానికి పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దాదాపు రూ.500 కోట్లతో ఏర్పాటు చేసే కోచ్ ఫ్యాక్టరీతో దాదాపు 2000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనికి బదులుగా కాజీపేటలో 'పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్'ను ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దీని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయాలున్నాయి. కోచ్‌లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని పక్కన పెట్టి, గూడ్స్ వ్యాగన్ల మెయింటెనెన్స్‌కు సంబంధించిన ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను పెడితే ప్రయోజనమేమిటని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

## ధరణి అర్జీలకు మోక్షం?

-మొదటిపేజీ తరువాయి

పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలని అన్నారు. అనంతరం ఆర్డీఓ స్థాయి అధికారి అర్జీలను వెరిఫై చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో , ఆర్డీఓలు పంపిన వివరాల ఆధారంగా అర్జీలను అడిషనల్ కలెక్టర్ ఆమోదించవచ్చని, తిరస్కరించవచ్చని తెలిపారు. ఫైనల్‌గా కలెక్టర్ తుది నిర్ణయం తర్వాత అడిషనల్ కలెక్టర్ ఆమోదించాలని సూచించారు.

**భారీగా పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య..**

గతంలో అన్ని మాడ్యూల్స్ కలెక్టర్లే చేయడంతో.. ఆ పనిభారంతో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు. ఇప్పుడు వారికి పని తగ్గించి.. అందులో కొన్ని బాధ్యతలు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలకు అప్పగించారు. ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదని అన్నారు. ప్రభుత్వ ఒత్తిడితో దాదాపుగా అన్నీ రిజెక్ట్ చేసుకుంటూ పోయారన్నారు.. ఆ తర్వాత మళ్లీ అప్లై చేసుకోవడంతో పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య భారీగా పెరుగుతుందని చెప్పారు. ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో ధరణి విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని అన్నారు.. కొత్త ఆర్వోఆర్ చట్టం ఈ అసెంబ్లీ సెషన్స్‌లో తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ లోపు ధరణి పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని నవీన్‌మిత్తల్ తెలిపారు.

**జీరో స్టేజికి తీసుకురావాలి...**

కాగా.. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిశీలించి జీరో స్టేజికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తులు వేగవంతంగా క్లియర్ చేసేందుకు ఎమ్మార్వోలకు అదనంగా లాగిన్‌లు ఇచ్చారు. రోజుకు వంద చొప్పున పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలని లక్ష్యం విధించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకూ ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని.. తిరస్కరిస్తే, ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులను నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఓపెన్ చేసేందుకు, వాటి పరిష్కారానికి అవసరమైన రిపోర్టులు అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్‌లు ఇచ్చారు. ఇప్పటి వరకూ తహశీల్దార్లకు ఒకే లాగిన్ ఉండేది.

**మరో లాగిన్ ఇవ్వాలని ఆదేశం...**

ఆ లాగిన్ ద్వారానే ధరణి దరఖాస్తుల పరిశీలన, రిపోర్టుల అప్‌లోడ్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేవి. ఇప్పుడు వారికి అదనంగా మరో లాగిన్ ఇవ్వాలని కలెక్టర్లకు మిత్తల్ సూచించారు. ఒక లాగిన్ ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, మరో లాగిన్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్లకు (డీటీ) ఇచ్చిన లాగిన్ ద్వారా ధరణిలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ లాగిన్‌లు ఇచ్చే అధికారం కలెక్టర్లకు ఉండేది. ఆ బాధ్యతలను నుంచి వారిని తప్పించి అదనపు కలెక్టర్లకు అప్పగించారు.

**ప్రత్యేక మాడ్యూల్..**

ప్రతి సమస్య పరిష్కారానికీ ఒక ప్రత్యేక మాడ్యూల్ ఉందని.. వాటి ద్వారా అన్నీ పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి వీలులేని దరఖాస్తులు ఉంటే కారణాలు చెప్పి రిజెక్ట్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూల్ పొజిషన్‌కు లోబడి పనిచేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొన్ని మాడ్యూల్స్‌లో వచ్చిన దరఖాస్తులకు మాత్రమే ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి.. మిగతా దరఖాస్తులను చెక్‌లిస్టులో ఉన్న సమాచారం ఆధారంగా అప్రూవ్ చేసేవారని అన్నారు. ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి.. ప్రొసీడింగ్ ఆర్డర్‌ను తప్పనిసరిగా అప్‌లోడ్ చేసే విధానాన్ని తీసుకొచ్చినట్లు నవీన్‌మిత్తల్ వెల్లడించారు.

## వాళ్ల వ్యాఖ్యలపై నేను స్పందించను..



**నల్గొండ:** తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతామని చెప్పారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ. 500కు సిలిండర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పర్యటిస్తారని.. ఆ తేదీని రేపు ప్రకటిస్తామని చెప్పారు. పలు ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మెడికల్ కాలేజ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారని అన్నారు. ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్ గురుకులాకు పోదామంటే తాను వస్తాను.. కానీ పిలగాళ్లు కేటీఆర్, హరీష్ వాఖ్యలపై తాను మాట్లాడనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి



-మొదటిపేజీ తరువాయి

బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, పుకార్లతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు

# దూసుకుపోతున్న 'మెట్రో'.. రికార్డుసాయిలో ప్రయాణికులు

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఏడేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు సంబంధించిన వేడుకలు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఇవాళ(గురువారం) జరిగాయి. మెట్రో ప్రయాణంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఇప్పుడు ఈ స్థితికి మెట్రో వచ్చిందని చెప్పారు. ఏడేళ్ల క్రితం ఇదే రోజున ప్రధానమంత్రి నేంద్రమోదీ మెట్రో రైల్ ప్రారంభించారని గుర్తుచేశారు. మెట్రోతో పాటు తన ప్రయాణం కూడా 7ఏళ్లు పూర్తి అయ్యిందని చెప్పారు. ఎల్ అండ్ టీ చేపట్టిన ప్రతి ప్రాజెక్టు విజయవంతంగా ముందుకు వెళుతుందని అన్నారు.

**ప్రభుత్వ సహకారం..**

ప్రభుత్వం నుంచి ఈ ప్రాజెక్టుకు మంచి సహకారం వచ్చిందన్నారు. రాబోయే మూడు నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు లాభాల్లోకి వస్తుందని వివరించారు. ప్రజా రవాణాపై చాలా ఒత్తిడి ఉందని అన్నారు. ఢిల్లీ మెట్రో 22 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో ఉందని తెలిపారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైల్‌లో బ్యాక్ బోన్‌గా ఉండనున్నాయని చెప్పారు. హైదరాబాద్ మెట్రో చాలా ఏకో ఫ్రెండ్లీ సిస్టమని తెలిపారు. కార్బన్ కమిషన్‌ను తగ్గించడంలో హైదరాబాద్ మెట్రో చాలా కీలకంగా ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో 7 నుంచి 8 శాతం ప్రయాణికులను మెట్రో తమ గమ్యస్థానాలకు చేర్చుతుందని అన్నారు. కరోనా టైంలో కొంత ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. తర్వాత అన్ని మెట్రోల కంటే వేగంగా హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. ఇప్పుడు సాధారణంగా 4.67 లక్షల ప్యాసింజర్స్ ఉండగా అత్యధికంగా 5.6 లక్షల ప్యాసింజర్స్ వచ్చారన్నారు. అమీర్‌పేట్ మెట్రో ఉదయం సాయంత్రం సమయాల్లో చాలా ఎక్కువ రద్దీగా ఉందని, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణాను అందించేందుకు హైదరాబాద్ మెట్రో రైలు కట్టుబడి ఉందని తెలిపారు.

**విస్తరణ జరగకపోవడంతో..**

కాగా.. గత పదేళ్లలో ఏ మాత్రం విస్తరణ జరగకపోవడంతో హైదరాబాద్ మెట్రో దేశంలో రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయిందని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మొదటి స్థానంలో ఢిల్లీ (415 కిలోమీటర్లు), రెండో స్థానంలో బెంగళూరు (74 కిలోమీటర్లు) ఉన్నాయని చెప్పారు. అక్కడి ప్రభుత్వాలు చొరవ తీసుకోవడంతో మెట్రో విస్తరణ పెద్దఎత్తున జరిగిందన్నారు. మనవద్ద 69 కిలోమీటర్ల వరకే చేపట్టామని, విస్తరణ గురించి వెంటనే పట్టించుకోకుంటే 9వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.



హైదరాబాద్ మెట్రో ప్రారంభించి ఏడేళ్లయిన సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి రసూల్‌పురాలోని మెట్రో భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలో అన్ని ప్రాంతాలకు మెట్రో రైలును నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. మొదటి దశ సమయంలో మెట్రో వద్దని చాలామంది వ్యతిరేకించారని, ఇప్పుడు తమకంటే తమకు కావాలని పట్టుపడుతున్నారని తెలిపారు. మొదటి దశ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి రెండో దశ ప్రతిపాదనలను స్వయంగా సమీక్షించారని చెప్పారు. జనవరి నుంచి సెప్టెంబరు వరకు పదిసార్లు తమతో సమీక్షలు నిర్వహించారన్నారు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రపంచంలోనే విజయవంతంగా మెట్రోను నడిపిస్తున్న ఏకైక నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని వ్యాఖ్యానించారు.

**కేంద్రానికి డీపీఆర్ సమర్పణ**

రెండో దశలో 116.4 కిలోమీటర్ల మేర ఆరు కారిడార్లను ప్రతిపాదించామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 6వ కారిడార్ (ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కి.మీ.) ప్రతిపాదనలు విడిగా రూపొందించామని, మిగిలిన 5 కారిడార్ల (76.4కి.మీ.) పనుల డీపీఆర్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో నవంబరు 4న కేంద్రానికి సమర్పించామని చెప్పారు. రెండు నెలల్లోపు కేంద్రం నుంచి అనుమతి రావచ్చని తెలిపారు. రెండో దశలో రైళ్ల సగటు వేగం గంటకు 35 కిలోమీటర్లు ఉంటుందని, దీన్ని నాగోల్-ఎయిర్‌పోర్ట్ లైన్‌లో పెంచే అవకాశం ఉందన్నారు. ఈ మార్గంలో మొత్తం 24 స్టేషన్లను ప్రతిపాదించామని, వాటిలో 4 స్టేషన్లు తగ్గించి వేగం పెంచుతామన్నారు. ప్రారంభంలో 3 కోచ్‌లతో రైళ్లను నడిపిస్తామని, తర్వాత 6 కోచ్‌లకు పెంచుతామన్నారు. ఫేజ్-1 అనుభవంతో పార్కింగ్, బస్‌బేలు, ఆటోల కోసం స్టేషన్ల గ్రౌండ్ లెవెల్‌లో స్థలాలు సేకరిస్తామన్నారు. రెండో దశ విస్తరణలో కిలోమీటర్‌కు నిర్మాణ వ్యయం రూ.318 కోట్లుగా అంచనా చేశామని చెప్పారు. రెండో దశలో ప్రతిపాదించిన 5 కారిడార్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.7,313 కోట్లు (30శాతం), కేంద్రం వాటా రూ.4,230 కోట్లు (18శాతం) కాగా, మిగ తా 48శాతం అంటే రూ.11,693 కోట్లను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుతో జైకా, ఏడీబీ, ఎన్‌డీబీ వంటి అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాలు సేకరిస్తున్నామని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు. ఈ రుణాలపై 2 శాతం వడ్డీ ఉంటుందన్నారు. మిగతా 4శాతం అంటే రూ.1,033 కోట్ల పెట్టుబడిని పీపీపీ విధానంలో సమకూర్చుకుంటామని తెలిపారు. మొదటి దశలో భారతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ 9 శాతం నుంచి 10 శాతం ఉండటంతో నిర్మాణ సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న 7.5 కిలోమీటర్ల పనులను జనవరిలో ప్రారంభిస్తామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ ధర గజానికి రూ.23 వేలు ఉందని, తాము రూ.65 వేలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**విశేష ప్రజాదరణ..**

హైదరాబాద్ మెట్రోరైలు అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. మెరుగైన రవాణాను అందిస్తోంది. తొలిరోజుల్లో సగటున 1.60 లక్షల నుంచి 2.10 లక్షల మంది రాకపోకలు సాగించగా, ప్రస్తుతం 5.6 లక్షల వరకు ప్రయాణిస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో సుమారు రూ.14,132 వేల కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. 2017 నవంబర్ నుంచి ఎల్బీనగర్-మియాపూర్(%హదీఅుుస్త్రుతీ-వీఋఖుజూబతీ%), జేబీఎస్-ఎంజీబీఎస్, నాగోలు-రాయదుర్గం కారిడార్ల పరిధిలోని 69.2 కిలోమీటర్ల మార్గంలో రైళ్లు నడుస్తున్నాయి. ఆరంభంలో హైదరాబాద్ మెట్రోరైలు అధికారులు చాలా సవాళ్లను ఎదుర్కొన్నారు. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్అండ్‌టీ అధికారులు తీవ్రంగా కృషి చేసి ఆయా కారిడార్లలో పిల్లర్ల నిర్మాణానికి కావాల్సిన ఆస్తుల సేకరణకు పకడ్బందీగా చేశారు. సమర్థవంతంగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

**ప్రతి 3 నుంచి 6 నిమిషాలకో రైలు**

మెట్రోరైళ్లకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతున్న రైళ్లు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి రైలు వస్తుండటంతో ప్రయాణికులు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. కొవిడ్ కాలంలో ప్రయాణికుల సంఖ్య కొంతమేరకు తగ్గినా మళ్లీ పుంజుకుంది. కారిడార్-1లోని ఎల్బీనగర్‌లో రోజుకు 40 నుంచి 50 వేల మంది, కారిడార్ 3లోని రాయదుర్గంలో 35 నుంచి 40 వేల మంది ప్రయాణిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కారిడార్-2 జేబీఎస్-ఎంజీబీఎస్‌లో తక్కువ మొత్తంలో ఉంటున్నారని, ఈ మార్గంలో రోజులో గరిష్ఠంగా 25 వేలు దాటడం లేదని పేర్కొంటున్నారు. వచ్చే మూడేళ్లలో 80 కోట్ల మందికి చేరేందుకు ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు.

## సంపాదకీయం

# భారత యూనియన్‌లో విలీనానికి నైజాం విముఖత

1947 నవంబర్ 29 తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న స్థితే కొనసాగాలని నిజాం– భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన రోజు. ఈ దిన పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకునే చిరు ప్రయత్నం ఇది. యావత్ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నైజాం పాలిత హైదరాబాద్ రాజ్యానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళు కూడా లేకుండా చేశారు. పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరా టాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724–1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరానివైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్ధం ఎల్లారెడ్డి, మగ్ధూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్భృతం అయిన వేళ . . .రజాకార్ల ఆగడాలు భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. 1946 – 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వీ రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది.యథాతథ స్థితికి ఒప్పందం... వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్థమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యథాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరఫున ఏజెంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు. అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తులైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపుకు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

# రైతు కోసం గళమెత్తిన సంస్కర్త

పందొమ్మిదవ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జోతిరావు ఫూలే. జోతిరావు తండ్రి గోవింద్ రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూనాలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుండి వచ్చిన ఫూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు. ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలా వరకు సామాజిక దోపిడి. ఆర్థిక దోపిడి కలిసే ఉంటాయి. మన దేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. కనుక ఫూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూనా ప్రజల చేత 'మహాత్మా' అన్న బిరుదు పొందిన ఫూలే 1827 ఏప్రిల్ 11న పూనాలో పుట్టారు. 1890 నవంబర్ 28న మరణించారు. ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి ఫూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏళ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణీలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చిందన్నది దాచిపెట్టలేని నిజం. వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన ఫూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. ఫూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరపు ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూ మతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్ లాల్ నెహ్రు చెప్పినట్లు ఆ సంస్కరణలు సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. ఫూలే దానికి ఒక మినహాయింపు.

హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని ఫూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశ వాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి, దోపిడికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు. బ్రాహ్మణోమ దైవతం ( బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్ర రైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు. రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టక ముందు నుండే మొదలు పెడ్తారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో ఫూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు. బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమి శిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ ఫూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దాని వల్ల ఆ కుటుంబాలకు భూమి శిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్ది పాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు. తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్థాకలితో చస్తున్నారని ఫూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని ఫూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన శతాబ్దంన్నర క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్లు పవిత్రం అపవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకొన్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని ఫూలే డిమాండ్ చేశారు. అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారికి వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను 6వ తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంత కాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా ఫూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు.

ముప్పయ్యేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరిస్తుంది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమ పద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు. వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెడుతున్నారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడ్తారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తున్నారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని ఫూలే విమర్శించారు.

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా ఫూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరపు దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలి. వాటి ఉపయోగంపై శిక్షణనివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపు నీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగుబడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాల నుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి. కమ్మరి, వడ్రంగి పని నేర్చుకొన్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయ శాఖ, మిలిటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు. ఉన్నతాధికారుల జీతాలు తగ్గించాలని కోరారు. చిన్ననాటి ముస్లిం స్నేహితుల వల్ల తనకు హిందూ మతంలోని స్వార్థం ఏమిటో అర్థమయిందన్నారు. తనకు జ్ఞానభిక్ష పెట్టిన స్కాటిష్ మిషన్‌కు, ప్రభుత్వ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. తన అభిప్రాయాలను పుస్తక రూపంలో తెలియచేయడానికి స్వేచ్ఛనిచ్చిన బ్రిటిష్ ప్రభుత్వ రాజకీయ వ్యవస్థకు, పుస్తకం ప్రచురణకు ఆర్థిక సహాయం చేసిన బరోడా మహారాజుకు కూడా ఫూలే కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ ఆమరణ దీక్ష నేపథ్యం


2009 నవంబర్ 29... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ, రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించబడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసిన చారిత్రక సందర్భం. నాలుగున్నర కోట్ల ప్రజలను ఒక్క టి చేసి, ఊరూ వాడను ఏకం చేసి, ముక్తకంఠంతో ఉద్యమ అగ్రనేత కు యావత్ తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలిచిన రోజు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెరాసను స్థాపించి, లక్ష్య సాధనకై, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెరవక, అలుపెరుగని పోరాట స్ఫూర్తితో, లక్ష్య సాధన పై అకుంఠిత విశ్వాసంతో, మరణ శాస నాన్ని స్వయంగా లిఖించుకుని, సంతకించ డానికి సంసిద్ధమై ప్రాణ త్యాగానికి తెరాస అధినేత సిద్ధమైన రోజు. అదే కేసిఆర్ ఆమరణ దీక్ష ప్రారంభానికి సిద్ధమైన రోజు. కేసిఆర్ త్యాగ నిరతే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి పునాది యనేది వివాద రహిత అంశం. కాదనలేని వాస్తవం. 2009 నవంబర్ 29న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం. ఆమరణ నిరాహార దీక్షకు ముందు వ్యూహారచన, మానసిక సన్నద్ధం కోసం 26వ తేదీ సాయంత్రం కేసిఆర్ కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీరతిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గమధ్యలో అదుపులోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి. అనాటి అర్ధరాత్రి ఎమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం



పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది. 29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు ఛౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టుకు నిరసనగా అల్గునూరు ఛౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్... కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో.. తెలంగాణలో అగ్గిరాజుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉరకలెత్తింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదం తొక్కింది. శాతవాహన శివాలెత్తింది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు పిడికిళ్లు దించలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు. కోట్ల గొంతుకలు ఒక్కటయ్యాయి. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంబించి పోయాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి. అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమకారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

# విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని అలవాటు చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**బుధవారం జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వనపర్తి నందు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగవార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యజీవితంలో ప్రతి అంశాన్ని తార్కిక ఆలోచనలతో పరిశీలించాలని ఏది గుడ్డిగా అనుసరించవద్దని శాస్త్రీయ వైఖరులను కలిగి ఉండాలని అయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభా గుర్తించబడుతుందని, ప్రోత్సహించడం మూలాన వాళ్ళు ఆసక్తికరంగా ఆలోచన శక్తిని పెంచుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిబ్బంది మహానంది చంద్రశేఖర్, యుగంధర్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు నరేందర్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీఎంఓ యుగంధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, జై వి వి నాయకులు నారాయణ జ్యోతిర్మయి, నాగశేషి, అక్బర్,ఆడం శ్రీనివాసులు, పలు పాఠశాలల గైడ్ టీచర్స్, 120 మంది విద్యార్థులు హాజరైనారు.

# మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహబూబ్నగర్ నుండి చించోలి వరకు ఎన్ హెచ్ 167 రోడ్డువిస్తరణ పనులు జరుగుతుండడంతో పైపు షిఫ్టింగ్ లోభాగంగా నంచర్ల గేటు ఎస్సార్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న 300 ఎం ఎం డి ఐ పైప్ లైన్ షిఫ్ట్ చేయడం జరుగుతుంది కావున మహమ్మదాబాద్ మండల పరిధిలో ఉన్న 46 గ్రామాలకు మరియు శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు నీటి సరఫరా అంతరాయం కలుగుతుంది కావున మండల ప్రజలు దీనికి సహకరించాలని వికారాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలమారెడ్డి గారు పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది

# గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా పేరుగాంచిన మహెూన్నత వ్యక్తి పూలే





## స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా ప్రజల నుంచి నీరాజనాలు అందుకున్న వ్యక్తి జ్యోతిరావు పూలే అని వనపర్తి జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ అన్నారు. నవంబర్ 28 జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంస్కరణ ఉద్యమాలకు నిలువెత్తు నిదర్శనం మన జ్యోతి రావు పూలే, ఆయన తుది శ్వాస విడిచే వరకు సమాజ సంస్కరణ ఉద్యమాలపై పోరాడినాడని, మనందరికీ ఒక గొప్ప స్ఫూర్తి దాత అని, ఆయన చేసిన సంస్కరణలు లింగ వివక్ష జాతి వివక్ష లేకుండా సమసమాజ స్థాపనకు ఎంతగానో ఉపయోగపడతాయని, భారతదేశం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి అని అన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. నవంబర్ 28.**

మందమర్రి పట్టణం జయశంకర్ సార్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విహెచ్ పి ఎస్ జాతీయ నాయకులు బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే తాను తన భార్యకు స్వయంగ విద్య నేర్పించి ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి ,స్త్రీలు చదువుకోవాలని తెలియజేశారు. సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని అనేక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేశారు. అంటరానితనం తనం నిర్మూలించాలని ఎస్సీ ఎస్టీలు బీసీ మైనారిటీలు విద్య నేర్చుకోవాలని బహుజనులు రాజ్యాధికారం వరకు, ప్రయాణం చేసి, రాజ్యాధికారం సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు,సోతుకు సుదర్శన్,గజ్జలి లక్ష్మణ్,నోముల ఉపేందర్ గౌడ్, ముల్కల రాజేంద్రప్రసాద్,రామ్ టైంకి,దుర్గారాజ్, నూతి అంజయ్య ,నీలం శ్రీనివాస్,బై రాజు శ్రీనివాస్, ఎనగ ందుల శ్రీనివాస్,గొర్రె రాజేంద్ర పసాద్,మారు రమేష్, ఎండి నజీర్,ఎండి జావిద్ ఖాన్,సాదుల విద్యాసాగర్,ఎండి ఆఫీస్,వాసాల సాగర్,బండి రవి,సిరిపురం గణేష్,అట్లా భీమయ్య,దురిశెట్టి రాములు,ఆవుల శ్రావణ్,శ్రీనివాస్,వేముల శ్రీనివాస్,ఎండి సుకూర్,కొలిపాక రమేష్,చేగొండ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్స్ ఉండవా?

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ ప్రభుత్వం టెన్త్ పరీక్షల మార్కుల విధానంలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఒక సబ్జెక్టుకు ఇకపై 100 మార్కులకు పరీక్షలు నిర్వహించనుందని 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఇంటర్నల్స్కు 20 మార్కులు, రాత పరీక్షకు 80 మార్కులు ఇచ్చేవారు. గ్రేడింగ్ విధానంలో ఫలితాలు ఇస్తున్న నేపథ్యంలో ఇంటర్నల్ మార్కులు అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇంటర్నల్ ప్రాజెక్టు వర్క్ చేయించి మరో మూడు నెలల్లో పరీక్షలు ఉండగా ఇప్పుడు పరీక్ష విధానాన్ని మార్చడం వల్ల కొంత ఆందోళన గురవుతున్నట్లు పలువురు భావిస్తున్నారు దీనిపైన విద్యాధికారుల నుంచి అధికారిక సమాచారం రాలేదని కొందరు ఉపాధ్యాయులు అంటున్నారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు



## మందమర్రి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**అగ్నిధార న్యూస్. మందమర్రి. నవంబర్ 28. :** మందమర్రి పట్టణంలోని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రోజున మందమర్రి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. అత్యంత ఘనంగా బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి, జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రమోహన్ గౌడ్, మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో.. వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మందమర్రి పట్టణంలో నిర్వహించడం, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ.. పాటుపడాలని తీర్మానం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం మందమర్రి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో, ప్రతి ఒక్కరూ బలంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అన్ని కుల సంఘాలు బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికై కలిసి రావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29 వ,తేదీన మంచిర్యాల పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, దానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరవుతున్నారు. కావున బీసీ సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు, అన్ని కులాల బీసీ సంఘం నాయకులు, బీసీ కుల బంధువులు, బీసీ యువజన నాయకులు అందరూ పాల్గొని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. బిసి అభివృద్ధికై ప్రతి ఒక్క బీసీ పౌరులు నడుం బిగించి ఈ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమరి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, మండల అధ్యక్షులు కుదిరి అంజయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బీర వేణుగోపాలరావు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ పారుపల్లి శివరామకృష్ణ, ముఖ్య సలహాదారుడు రామసానీ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోలు కుమార్, గట్ల సారంగపాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి



**అగ్నిధారన్యూస్, ధర్మసాగర్ :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని నిట్ ఆచార్యులు ఆంజనేయులు తెలిపారు. జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య రాములు అధ్యక్షతన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు గురువారం నాడు ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ పాఠశాల డైరెక్టర్ లయన్ రాజిరెడ్డి ఈ సంబరాలను ప్రారంభిస్తూ వరంగల్ త్రినగరికి నిట్ వరంగల్ తలమానికం అందులో పని చేసే ఆచార్యుల ద్వారా పాఠశాల స్థాయి నుండే పరిశోధన చేసే బీజాలు పడేలా విద్యార్థులు అంది వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు మనది శాస్త్ర సాంకేతిక రంగాల యుగం హేతువుతో ఆలోచించి సైన్స్ పద్ధతిలో జీవించినప్పుడే అద్భుతాలు సృష్టించగలం అన్నారు. మరో వక్త నిట్ ఆచార్యులు రవికుమార్ మాట్లాడుతు క్రీడలు మానసిక ప్రశాంతతకు, జట్టు భావనను పెంపొందించి రోజువారి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయన్నారు. ఆచార్య రాములు డార్విన్ పరిణామ సిద్ధాంతం సామాజిక అభివృద్ధిలో మూఢనమ్మకాల నిర్మూలనలో ఎలా దోహదపడుతుందో తెలియజేశారు. జిల్లాలోని 14 మండలాల నుండి 143 మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో ఫాతిమా బాలికొన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్ వర్ధన్నపేట, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లు ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారు. బిక్షపతి సంధానకర్తగా వ్యవహరించగా, ధర్మ ప్రకాష్, కుమారస్వామి, దయాకర్, వేణులు క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు. నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి, అశోక్, బిక్షపతి, వందన లు మరియు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** గురువారం రోజు స్థానిక గౌతమ్ నగర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమవారపు లావణ్య ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది శిబిరంలో పాల్గొనగా వారికి షుగర్ మరియు బిబి టెస్టులను చేసి నేత్ర వైద్య శిబిరములో 20 మందికి ఆపరేషన్ కొరకై రేకుర్తి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మగువ ప్రెసిడెంట్ సునీత, బీనా, తిరుమల,సత్గుణ, స్వరూప,జ్యోతి ,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** గద్వాల మాజీ ఎం.ఎల్. ఎ కీర్తిశేషులు గట్టుభీముడు కుమార్తె రామేశ్వరి వివాహం ఈశ్వర్ తో,గురువారం జరిగింది, పానగల్ మండలంలోని బుసిరెడ్డిపల్లి టిఆర్ఎస్ నాయకుడు కృష్ణయ్య కుమారుడు శ్రీకాంత్ వివాహం జోష్నతో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి, పృధ్వీరాజ్, చంద్రశేఖర్ నాయక్, గద్వాల మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఏటీఎం ధ్వంసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి.నవంబర్ 28.:** మందమర్రి: ఏటీఎం ధ్వంసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ గర్మిళ్ల బ్రాంచ్ కు సంబంధించిన ఏటీఎంలో చోరీకి పాల్పడిన, మందమర్రికి చెందిన ఇప్పనపల్లి శ్రీకాంత్ కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ... జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిరోషా బుధవారం తీర్పునిచ్చారని, మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు. 2021 జనవరి 26న రాత్రి శ్రీకాంత్ ఏటీఎంలోకి ప్రవేశించి, మిషన్ ధ్వంసం చేసి చోరీకి యత్నించాడని పేర్కొన్నారు.

# గాంధీభవన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (గాంధీభవన్)లోఈ రోజు పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసనాహక సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ ఇంఛార్జి దీపక్ మున్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ పాల్గొని ప్రసంగిస్తూ ఉమ్మడిమెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ , పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ పదవీకాలం మార్చి- 2025 తో ముగియనున్నది .అదే మాసంలో భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన తేదీలో ఎన్నికలు నిర్వహించబడుతాయి కావున ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పట్టభద్రుల, మరియు ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఓటరు మహాశయులను కోరినా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఈ ప్రజా ప్రభుత్వానికి మరింత అండగా ఉండడానికి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి, ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు త్వరితగతిన పరిష్కరించదానికి శాసన మండలికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సితక్క,తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించిన దేవి లక్ష్మి నరసయ్య ,తొగరి తిరుపతి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనకు గ్రామాల నుండి లక్షలాదిమందిగా తరలిరావాలని మాలలను దోషులుగా చిత్రీకరిస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలలంతా ఒకే వేదిక మీద ఐక్యతగా ఉండాలని మన భావి తరాలకు నష్టం జరగకుండా ఉండేలా 30% రిజర్వేషన్ కోసం పోరాడాలని రిజర్వేషన్ ఎత్తేసే కుట్ర జరుగుతున్న మనవాదులకు బుద్ధి చెప్పాలని అంతా ఒకే తాటి మీద ఉండి యువకులు మహిళలు మేధావులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఒక దీక్షలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కన్నాల మాల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీలక్ష్మీ నరసయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. తొగరి తిరుపతి,బుట్టి మీనయ్య,బుట్టి కృష్ణ ప్రసాద్, సంబోజి కుమార్,బుట్టి సాంబశివ మూర్తి,బుట్టి దామోదర్.బుట్టి కమలాకర్.. శ్రీనివాస్. కనకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ శ్రీమై లో బీజేపీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సభ్యత్వ సమీక్షా సమావేశం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు ఎన్టీపీసీ లోని హెూటల్ శ్రీ మయి గ్రాండ్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రభారి, ఆర్మూళ్ళ పొచన్న , జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు ప్రాముఖ్యత గురించి ముఖ్య అతిథులువివరించడం జరిగింది.జిల్లాఅధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఉత్సాహవంతమైన ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి అని.ఈ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయడం ద్వారా పార్టీ బలాన్ని పెంపొందించుకోవడం జరిగిందన్నారు.ప్రతి గ్రామం, పట్టణంలో సభ్యత్వం చేరికను మరింత వేగవంతం చేయాలని, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన కార్యకర్తల నెట్వర్క్నురూపొందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా ఉండబోతుందని అన్నారు. ప్రతి మండలం, నియోజకవర్గంలో సభ్యత్వ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించుకోవడం జరిగిందన్నారు.కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...మనం కలిసికట్టుగా పని చేస్తే బీజేపీ విజయాన్ని ఈ ప్రాంతంలో కూడా చాటిచెప్పగలమనే నమ్మకం ఉంది అన్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ పార్టీలో భాగస్వామ్యాన్ని అందించడమే మా ఉద్దేశ్యం, అన్నారు.ఈసమావేశంలో మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, కోడూరిరమేష్,బాణాలస్వామి, మామిడాలశ్రీనివాస్,కొండపర్తి సంజీవ్,అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్,సిలివేరు అంజి,ఈదునూరినర్సింగ్,చిరంజీవి మాడ ప్రభాకర్ రెడ్డి,జక్కుల ప్రవీణ్,జక్కన బాలు,కందుల సత్త్యయ్య,కందుల సంతోష్,కుర్ర రాజేందర్,గోపు.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ వారికీ మద్యం సేవించి పట్టుబడితే జైలుకే.

**అగ్నిధారన్యూస్ రామగుండం కమిషనరేట్ గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ఆదేశాల మేరకు మందుబాబులపై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కేసు నమోదు చేసి జరిమానాలతో సరిపెట్టకుండాకోర్టు ముందు హాజరు పరిచి ఏకంగా జైలుకు తరలించడం జరుగుతుంది. గత కొద్ది కాలంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వారి సిబ్బంది వాహన తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను కోర్టు ముందు హాజరుపరచగా జడ్జి విచారించి మందుబాబులకు ట్రాఫిక్ వీధులు నిర్వహించాలని, కోర్టు క్లీనింగ్ పనులు చేయాలని, కొంతమందికి జరిమానాలు మరియు కొంతమందిని జైలు శిక్ష విధించడం జరుగుతుంది. అదేవిధంగా ఈరోజు 14 మంది మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారినిపెద్దపల్లి కోర్టులో హాజరుపరచగా జడ్జి ఎన్ మంజుల విచారించి 11 మందికి రూ.11,400/- లు జరిమానా విధించారు. సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందినఈరెల్లి సతీష్ కు 3 రోజులు జైలు శిక్ష,మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట కు చెందిన మొగుళ్ల సంతోష్ కు,పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు వీరికి 2 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ... ప్రమాదాల నివారణే లక్ష్యంగా మందుబాబులపై ప్రత్యేక దృష్టి సారించాం అని రోడ్డు ప్రమాదలలో అత్యధికంగా జరిగేవి మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని అన్నారు. జరిమానాలు విధిస్తున్న చాలామందిలో మార్పు రావడంలేదని పలుమార్లు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారిని కోర్టు లో హాజరు పరచగా జడ్జి జైలు శిక్షతోపాటు జరిమానాలు కూడా వేయిస్తున్నారని అన్నారు. .

# శివసాయికంపెనీ ఎంప్లాయిస్ కలిసిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి నాగయ్య

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని :** ఈరోజు గోదావరిఖని పట్టణంలో శివ సాయి మల్టీ ప్రొడ్యూస్ కంపెనీ వార్షికోత్సవం సందర్భంగా ఎంప్లాయిస్ ని కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోకల నాగయ్య, నాగయ్య మాట్లాడుతూ... ఓటరు నమోదును అందరూ ఉపయోగించుకొని మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పట్టబద్రుడు ఉపయోగించుకోవాలని ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళా సోదరిమణులు మీలో ఒకడిగా మీ సమస్యల పట్ల నిరంతరం పోరాడుతానని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ మల్లారెడ్డి కంపెనీ డైరెక్టర్స్ ఎంప్లాయిస్ 200 మంది పాల్గొన్నారు.

# ఏ ఐ టీ యూ సీ యూనియన్ తో .. 50వ, నిర్మాణాత్మక సమీక్ష సమావేశం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి.నవంబర్ 28. :** కొత్తగూడెం,ఇల్లందు క్లబ్ నందు డైరెక్టర్ (పి%పి) %% 'పా' జి.వేంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన గుర్తింపు సంఘం

(ఏఐటియూసి) యూనియన్ తో..50 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్ (పి%ఊ%పి) %ఊ% 'పా' వేంకటేశ్వర రెడ్డి, అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లెందు క్లబ్ నందు, తేదీ: 28.11.2024, గురువారం నాడు గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య ,జనరల్ సెక్రెటరీ కె.రాజ్ కుమార్, ఇతర తొమ్మిది ఏరియాల నాయకులతో 50 వ, నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముందుగా సంస్థ ఛైర్మన్ %ఊ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్,ఐఆర్ఎస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా..ఈ సమావేశాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని,సింగరేణి సంస్థ ఉత్పత్తి , ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. అదే విధముగా ఏఐటియూసి గుర్తింపు సంఘం గాఎన్నిక అయ్యాక జరుగుతున్న మొదటి, సంస్థలో 50 నిర్మాణాత్మక సమావేశం సంధర్భముగా.. శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (పి%ఊ%పి)%ఊ% 'పా' వేంకటేశ్వర రెడ్డి,అధ్యక్షతన సుహృధ్భావ వాతావరణంలో ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించడం జరిగింది.

1.ఎన్ .సి.డబ్ల్యూ.ఏ పరిధిలోకి రాని అన్ని అలవెన్సులు పెంచాలి.

కార్మికులందరికీ కొత్త ఇన్సెంటివ్ పాలసీని ప్రవేశపెట్టాలి, ప్లే డేస్ మరియు పిహెచ్డిలలో ఎన్-1 పాలసీని రద్దు చేయాలి.

2. 2000 ర్యాంక్తో సంబంధం లేకుండా ప్రస్తుత మెరిట్ స్కాలర్షిప్ 57 స్లాట్లకు చెల్లించాలి. మెరిట్ స్కాలర్షిప్ను రూ.50,000కు, పెంచాలి.

3. కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న రామగుండంలోని మెడికల్ కాలేజీలో సింగరేణియన్లకు 25 శాతం, ఎంబీబీఎస్ సీట్లు రిజర్వ్ చేయాలి.

2.కార్పొరేషన్ మెడికల్ బోర్డ్ ద్వారా అండర్ గ్రౌండ్ కి అనర్హులుగా ప్రకటించిన మైనింగ్ సిబ్బంది, ట్రేడ్స్మెన్, ఈ.పి.ఆపరేటర్లు (సర్టిఫికెట్ హెూల్డర్లు)కు, సూటబుల్ జాబ్ అందించాలి. ఉపరితలంపై తగిన పని ఇవ్వాలి.

సింగరేణి లో తొలగించబడిన జే.ఎం.ఇ.టి లను, ఇతరులందరిని పునరుద్ధరించాలి.

3. ప్రైవేట్ ఏజెన్సీలకు బదులుగా..సింగరేణి లోని అన్ని క్యాంటీన్ లను నాణ్యత, తగు పరిమాణంతో యాజమాన్యమే నిర్వహించాలి. క్యాంటీన్ ఖర్చు కోసం ప్రతి ఉద్యోగికి రోజుకు రూ.25 లు. అందించాలి.

కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి.

4. కేడర్ స్కీమ్, ప్రమోషన్ పాలసీని సర్వే స్టాఫ్, కెమిస్టులు (క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్మెంట్), ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పారా-మెడికల్ స్టాఫ్, పీ ఓ ఏ లు, వర్క్షాప్ లలో మెల్టార్లుగా.. క్లర్కలలో (2019 మార్గదర్శకాల ప్రకారం). ఈ.పీ.ఆపరేటర్లు జీ ఆర్ నుండి, సి కి మరియు జీ ఆర్ సీ నుండి బీ కి, సమయానుకూల ప్రమోషన్లలో పదోన్నతి కల్పించాలి.

5. పెండింగ్లో ఉన్న అన్ని డిపెండెంట్ ఉద్యోగ కేసులతో సహా వంచన, విజిలెన్స్ కేసులలో జప్తు చేయబడిన మొత్తాన్ని సమీక్షించి, క్లియర్ చేయాలి.

6. మెషిన్ మైనింగ్ మరియు సెమీ మెకనైజ్డ్ మైనింగ్ విభాగాలకు ట్రేడ్స్మెన్ హెల్పర్లను కేటాయించాలి మరియు యు జి, పనిలో ట్రేడ్స్మెన్ కోసం అధికార పరిధిని నిర్వచించాలి.

పైన చర్చించిన అంశాలపై త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసుకుంటామని డైరెక్టర్ (పి%ఊ%పి)%ఊ% 'పా'జి. వేంకటేశ్వర రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో యజమాన్యం తరపున డైరెక్టర్ (పి%ఊ%పి)%ఊ% 'పా' శజి. వేంకటేశ్వర రెడ్డి, జిఎం( పర్సనల్) ఐఆర్%ఊ%పిఎం కవితా నాయుడు, జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఊ% ఆర్సి కే.శ్రీనివాస రావు, ఏసిఎంఓ ఎం.ఉష, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్,రాజ గోపాల్ మరియు ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, నాయకులు వై.రాంగోపాల్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా ఫూలే కు నివాళులు అర్పించిన చందర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు అని మహాత్మా జ్యోతిబా ఫూలే,వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం,మహాత్మా ఫూలే కార్యాచరణ మహెూన్నతమైనదని రామగుండం మాజీఎమ్మెల్యే కోరుకంటి చందర్అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. స్దానిక రాజేష్ దియేటర్ సమీపంలోనీ ఫూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చందర్ పూల మాల వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు ఫూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ బాదె అంజలి,నాయకులు అచ్చే వేణు, బోడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, మెడిసదానందం, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, తిమ్మెతి, ధర్మాజీ కృష్ణ, ఆర్శనపల్లి శ్రీనివాస్, ఆవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుకంటి విజయవర్ధంతి సందర్భంగా అన్నదానం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** సమాజంలోని అనార్దులకు తమ వంతుగా సహాయసహకారాలు అందించాలని పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. స్వర్గీయ కోరుకంటి విజయ వర్ధంతి సందర్భంగా స్దానిక పొచమ్మ దేవాలయం ఆవరణలో శ్రీధర్మశాస్త్ర అన్నదాన వెదిక ద్వారా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెదవారికి అకలితో ఉన్నవారికి అదుకోవలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పొరేటర్ బాదె అంజలి కవిత సరోజిని నాయకులు అచ్చే వేణు బోడ్డుపల్లి శ్రీనివాస్ కౌటం బాబు నారాయణదాసు మారుతి మెడి సదానందం సట్టు శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ తిమ్మెతి ధర్మాజీ కృష్ణ ఆర్శనపల్లి శ్రీనివాస్ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ పైప్ లైన్ పై ప్రజలకు మాక్ డ్రిల్ నిర్వహించిన ఐఓ సిఎల్ పిఎన్ జి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** ఈరోజు ఐఓసిఎల్ పిఎన్ జి (పైపు సహజ వాయువు) గ్యాస్ పైప్లైన్ లో ప్రజల అవగాహన కోసం ఐఓసిఎల్ టీమ్ ఒక మాక్ డ్రిల్ ని ఏర్పాటు చేసింది. ఐ ఓ సి ఎల్ పైప్ లైన్ లోఅనుమతి లేని వాళ్ళు జెసిబితో హెూల్ చెస్తుంటే గ్యాస్ పైప్ లైన్ కి హెూల్ పడి గ్యాస్ లీక్ అవుతుంటేఅక్కడికి ఐ ఓ సి ఎల్ టీమ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ వాళ్ళు వచ్చేసరికి ఫైర్ అంటుకొని ఉంటే వాళ్ళు దగ్గరిలో ఉన్న ఫైర్ ఇంజన్ ??రియు అంబులెన్స్ మరియు పోలీస్ వాళ్ళకి ఇన్ఫర్మ్ చేసారు. ఆర్ ఎఫ్ సి ఎల్ ఫైర్ టీం మరియు స్టేట్ ఫైర్ టీం ఇరువురు కలిసి ఫైర్ ని అధుపు చేసారు. ఐ ఓ సి ఎల్ టీమ్ వెళ్లి లీక్ అయిన ప్రాంతం లో జాయినింగ్ వర్క్ చేసి మళ్లీ తిరిగి గ్యాస్ సరపరా ని స్టార్ట్ చేసారు ఆర్ ఎఫ్ సి ఎల్ ఫైర్ ఇంజన్ టీమ్, పోలీస్ మరియు మెడికల్ టీమ్ చాల తోరగా స్పందించి సహాయం చేసారు అని ఐ ఓ సి ఎల్ హెడ్ తెలిపారు.

# అయ్యప్ప పాదయాత్ర భక్తులకు అల్పాహారం.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం శ్రీ అఖిల అయ్యప్ప శబరిమల పాదయాత్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గడప నాగరాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములకు కల్వచర్ల గ్రామానికి చెందిన బాబా టైర్ వర్క్స్,హీరో షో రూం యజమాని ఎం.డీ.ముజీబ్, పన్నూరుకు చెందిన గురుస్వామి బండి సారయ్యలు తమ వంతుగా బుధవారం రాత్రి అల్పాహారం అందించారు. తమిళనాడు రాష్ట్రంలోని ఊర్లోర్ గ్రామంలోని ఇళయరాజా గెస్ట్ హౌస్ లో అల్పాహారం కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. పాదయాత్ర చేస్తున్న రత్నాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ దర్ముల రాజ సంపత్(గురు కన్నె) స్వామి ద్వార పాదయాత్ర చేస్తున్న సుమారు130 మంది అయ్యప్ప స్వాములకు ఆయన కోరిక మేరకు అల్పాహారాన్ని అందజేశారు.

# సింగరేణి మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారి కోసం గుర్తించబడిన హెూదాలలో పనిచేస్తూ పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం అర్జీ త్రీ ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు.రామగుండం అర్జీ త్రీ ఏరియాలోని ఓసిపి టూ ఉపరితల గనిలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు గురువారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి ఆ హెూదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 10 మంది మహిళా బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు.దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనం తో పాటు భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, సంక్షేమాధికారి బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్పి లో ఐఎన్టియుసి గేట్ మీటింగ్.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల ఏఎల్పి లో పిట్ కార్యదర్శి మందల కొమురయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అర్జీ త్రీ మరియు ఏ.ఎపీ.ఏ ఏరియా లో ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు యూనియన్ ఎలక్షన్ల ముందు చేసిన వాగ్దానం ప్రకారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్,మినిమం వేజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ కార్మిక సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అదే విధంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు గార్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కార్యక్రమాలు చేపడుతున్నారు.అన్ఫిట్ అయినా కార్మిక పిల్లలకు సింగరేణిలో చేరే వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు వయసు పెంచడం జరిగింది. గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం జరిగింది. ఓపెనింగ్ సిద్ధంగా ఉంది. రెండు గుంటల ఇంటి స్థలం తో పాటు ఇన్కమ్ టాక్స్ లో పెరిక్స్ మీద టాక్స్ రద్దు చేసే విషయం జనక్ ప్రసాద్ గారు సిఎం గారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వర్యులు శ్రీధర్ బాబు గారి చొరవ తోని సెంటినరీ కాలనీ నుండి గోదావరిఖని వరకు ఫోర్ వే రోడ్డు అదే విధంగా సెంటనరీ కాలనీలో నీళ్ల కొరకు కార్మికులు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని పోతన కాలనీ నుండి సెంటనరీ కాలనీ వరకు అడిషనల్ గా పైప్ లైన్ 9 కోట్లతో వేయడం జరుగుతుందన్నారు. జి.ఎం స్ట్రక్చర్ సమావేశం లో నిర్ణయించి నటువంటి విషయం ఏఎల్పి నుండి 150 మంది జనరల్ మజ్దూర్ల ను ఆర్జీ త్రి ఏరియాకు బదిలీ మీద పంపడం జరుగుతుందని అన్నారు.సెంట్రల్ కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్ జి.ఎం స్ట్రక్చర్ సమావేశంలో చర్చలు జరిపిన విషయాలు వివరించారు. కష్టపడి పని చేస్తున్న కార్మికులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు,కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పెద్దలు జనక ప్రసాద్ గారి దృష్టికి తీసుకు వెళ్తున్నామని చెప్పారు.ఎల్లంకి రామారావు సి అండ్ ఎం.డి గారికి లేఖ ద్వారా ఐఎన్టీయుసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కార్మికులకు రావాల్సినటువంటి ప్రమోషన్స్,కార్మికులు నివసిస్తున్నటువంటి ఏరియాలలో రోడ్లు,నీటి వసతి తో పాటు మౌలిక వసతులన్నీ ఇంప్లిమెంట్ చేయాలని కోరినట్లు చెప్పారు.జి.ఎమ్ బ్రాంచ్ సెక్రటరీ సాయి కృష్ణ ఏఎల్పి లో కార్మికులు పడుతున్నటువంటి ఇబ్బందులను టాయిలెట్స్, ఆర్.ఓ వాటర్ ప్లాంట్ తో పాటు మౌలిక వసతులని ఏర్పాటు చేయాలని జి.ఎం స్ట్రక్చర్ మీటింగ్లో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిక్ కార్యదర్శులు మెడగాని వెంకటేష్,సర్వన్ మరియు ఐ ఎన్ టి యు సి నాయకులు జుబేర్,నరేందర్ ప్రేమ్,రాజు,వెంకటేష్ సతీష్,అంజి,ఇంద్రసేనరెడ్డిసంపత్,శంకర్ దయాల్ శర్మ ,కృష్ణ,స్వామి తదితరులు పాల్గొన్నారు,

# రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి




– వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సతీష్ కుమార్

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో కల్పించిన సౌకర్యాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సతీష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతుల శ్రేయస్సు దృశ్య రైతులకు తాము పండించిన వ్యవసాయ దినుసులు అమ్మకానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయు విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోలుకు అవసరమైనటువంటి ఎలక్ట్రానిక్ తూకం యంత్రం, తేమ కొలుచు యంత్రం, ధాన్యం శుభ్రపరిచే యంత్రం, ధాన్యం తడవకుండా ఉండుటకు టార్ఫాలిన్ కవర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనివలన ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగి రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని అన్నారు.మార్కెట్ యార్డ్ కు వచ్చు రైతులకు తమ యొక్క ధాన్యాన్ని ఆరబెట్టుకొనుటకు తగిన వసతులు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లో తమ సరుకులను అమ్ముకోవాలని తెలియజేశారు.


# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు..!

**కమాన్ పూర్, నవంబర్ 28:** మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే సమాజ హితం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మండల శాఖ అధ్యక్షులు పొన్నం నవీన్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దాసరి రామస్వామి, చత్రపతి శివాజీ వ్యవస్థాపక అధ్యక్షులు జంగంపల్లి శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గంట శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు భూపెల్లి మల్లేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుక్క రవీందర్, నాయకులు పులిపాక దేవేందర్, గట్టు సతీష్ గౌడ్, జంగపల్లి లక్ష్మణ్, సుంచు శ్రీనివాస్, భూంపెల్లి ఓదెలు, మాదాసు భీమయ్య, రాణావేన లక్ష్మీనారాయణ, చదువు వెంకట్ రెడ్డి, కూనమల్ల రాజనర్సులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండలంలో 58,83,600 బోనస్.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :** కమాన్ పూర్ మండలంలోని 157 మంది రైతులకు 58 లక్షల 83600 రూపాయలు జమ అయినట్లు వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు ఉడ్నాల సూర్యంకు తాను కవులు చేసిన 27 ఎకరాల సన్న వడ్ల బోనస్ ఇప్పటివరకు 2,26,000 బ్యాంకులో జమ కాగా మరో లక్ష రూపాయలు అతని అకౌంట్లో బోనస్ గా పడనున్నాయి. సూర్యం ఇప్పటివరకు 452 క్వింటాళ్ల వడ్లు వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాడు. కావున తనకు మూడు లక్షల పైచిలుకు బోనస్ వచ్చినందుకు రైతు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వరి ధాన్యాన్ని తప్పతాలు లేకుండా తీసుకువచ్చి బోనస్ తీసుకోవాలని వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ కోరారు.

# వివాహ మహోత్సవం లో పాల్గొన్న ఎంఎల్ఏ మాణిక్ రావు



అగ్నిధార న్యూస్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లో శుభం కన్వర్షన్ లో జరిగిన వివాహ మహోత్సవం లో పాల్గొన్న జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు, కప్పాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బి. రవికుమార్ కుమార్తె సరస్వతి, –సాయి కిరణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఎంఎల్ఏ వెంబడి మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశం,మండల పార్టీ మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు బి సంగమేశ్వర్, కేతకీ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నర్సింహగౌడ్,అడ్వకేట్ అంజయ్య,శ్రీనివాస్ రెడ్డి రాచన్న పాటిల్, తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి

– మంథని సీఐ బి. రాజు

– గంజాయి మత్తు పదార్థాల వినియోగం సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



**అగ్నిధార న్యూస్ మంథని :** విద్య తోనే ఏదైనా సాధ్యమని క్రమశిక్షణ తో ఉన్నత స్థానాలు అధిరోహించాలని మంథని సీఐ బి. రాజు అన్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంథని సీఐ బి. రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంథనిలో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ వలన జరుగు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంథని సీఐ మాట్లాడుతూ...ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేని పరిస్థితి ఉందన్నారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు సీఐ తెలిపారు.ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు.యువత ఇంటర్నెట్ ను పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు.ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల https://www.c ybercrime.gov.in కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సిఐ తెలిపారు. కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు . విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల ఆశలు నెరవేర్చాలని, వారికీ, అధ్యాపకులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, మంథని పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభాస్థలి పరిశీలన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, నవంబర్– 28:** రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద కాలువలోని సబ్ స్టేషన్ సమీపంలో) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కల తొలగించాలని, హైదరాబాద్ నుంచి బృందం వచ్చి స్టేజి నిర్మాణ పనులు ప్రారంబిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదికి మహా హారతి



**రామగుండం:** సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో గోదావరి తీరాన ఘనంగా గోదావరి నదిమతల్లికి మహా హారతి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించడం జరిగింది. హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు డా,శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గైనకాలజిస్ట్ డా, లక్ష్మి వాణి గారు, డెంటిస్ట్ రమ్య చిరంజీవులు నదిమ తల్లి హారతుల కార్యక్రమం లో పాల్గొని హారతులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా శాతం వెంకటరమణ మాట్లాడుతూ నదులు పూజనీయమైనవని భారతీయ సంస్కృతిలో ప్రకృతిలోని ప్రతిదీ భగవత్ స్వరూపముగా భావిస్తుంటారని ప్రాణం ఉన్నను ప్రాణం లేకపోయిననూ రాయి రప్ప చెట్టు పుట్ట ను పూజించడం భారతీయ సనాతన ధర్మంలో అంతర్భాగమని ఆ విధంగా నదీ జలాలను పూజించే సంస్కృతి రుగ్వేదము నుండి భారతీయులు అవలంబిస్తూ వస్తున్నారని ఈ విధమైన సంస్కృతి పరంపర వేల సంవత్సరాల క్రిందటనే ప్రారంభమైం దని నలంద తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి జ్ఞాన భిక్ష ను అందించినవని దురదృష్టవశాత్తు 800 సంవత్స రాలు మొగులుల, మరియు విదేశీ పరిపాలనలో భారతీయ సంస్కృతిని జీవన విధానాన్ని విధ్వంసం చేశాయని అన్నారు. కాస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నదిహారతుల కార్యక్రమం ఇంత బాగా నిర్వహిస్తారని అనుకోలేదని 13 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ లక్ష్మివాని గారు రమ్య గారు మాట్లాడుతూ కార్తీక మాసోత్సవంలో మహిళలు దీపారాధన చేయడం శుభ్రప్రదమని చిన్నప్పటి నుంచి మన తల్లులు మనకు నేర్పి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈసంపల్లి వెంకన్న, కృష్ణమూర్తి ఉత్సవ సమితి నాయకులు నలుమాసు సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, గుండ మంజుల, అంశాల వీరేశం,పొన్నం ఆంజనేయులు గౌడ్, కోడూరి రమేష్, శైలజ,రజిత, కృష్ణప్రియ, పద్మ, తదితరులు పాల్గొన్నారు. ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో వేద పండితులు గోదావరి తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూప హారతి, ఏక హారతి ఇవ్వడం జరిగింది.

# టీ బీసీ జేఏసీ,సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు



**జగిత్యాల :** టీ బీసీ జేఏసీ,తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు సందర్భంగా టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీ బీసీ జేఏసి,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు.పది మంది నిరుపేద వృద్ధులకు చలికాలం దృష్ట్యా స్వెట్టర్లు,దుప్పట్లు అందించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింప జేయాలని ,బీసీ లకు కేంద్రం లో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పూలే స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసి ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు,,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జర్నలిస్టు దూడం శ్రీశైలం,బీసీ జేఏసి జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మహిళా జేఏసీ జిల్లా నాయకురాళ్ళు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,వివిధ సంఘాల ప్రతినిధులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, యాకూబ్ ,కిషన్ రావు, సూర్యనారాయణ, విట్టల్, గంగాధర్,బక్కశెట్టి లక్ష్మి,విజయ, సింగం పద్మ, తదితరులు పాల్గొన్నారు .

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com